**తేదీ: 01/02/2018**

**ది సిర్సిల్లా కో-ఆపరేటిప్ అర్బస్ బ్యాంక్ లి., సిర్సిల్లా, తెలంగాణాపై**

**జరిమానా విధింపు.**

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు), సెక్షన్ 47(A) 1 (b) (సెక్షన్ 46 (4) తో కలిపి) క్రింద తమకు దఖలుపరచబడిన అధికారాలతో, భారతీయ రిజర్వ్ బ్యాంక్, ది సిర్సిల్లా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., సిర్సిల్లా, తెలంగాణాపై 0.50 లక్షల (రూపాయిలు 50 వేలు) నగదు జరిమానా విధించినది. ఎక్స్పోజర్ నిబంధనలు; చట్టబద్ధ / ఇతర పరిమితులు; మీ వినియోగదారుణ్ణి తెలుసుకోండి (KYC) నిబంధనలు; ఏంటి మనీ లాండరింగ్ చర్యలకు సంబంధించి, రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాలను / ఆదేశాలను ఉల్లంఘించినందున ఈ జరిమానా విధించడం జరిగింది.

రిజర్వ్ బ్యాంక్, ది సిర్సిల్లా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు షోకాజ్ నోటీస్ జారీ చేసినది. దీనికి బ్యాంక్, లిఖిత పూర్వకంగా జవాబు ఇచ్చినది. ఈ విషయమై నిజానిజాలు, బ్యాంక్ ఇచ్చిన జవాబు, మౌఖిక వినతులు పరిశీలించిన పిమ్మట, ఉల్లంఘనలు నిరూపించబడినట్లు, అవి నగదు జరిమానా విధించదగినవేననీ, రిజర్వ్ బ్యాంక్ నిర్ధారణకు వచ్చినది.

**అజిత్ ప్రసాద్**

**అసిస్టెంట్ అడ్వైజర్**

**పత్రికా ప్రకటన: 2017-2018/2094**